## తెలంగాణ సాయుధ పోరాటం

### సాయుధ పోరాటానికి కారణాలు



**1) నిజాం ప్రభుత్వ ప్రతిఘాత చర్యలు:**

- నిజాం "గస్తి నిషాన్-53" ద్వారా ప్రజలకు వాక్, సభా, పత్రిక స్వాతంత్ర్యాలను హరించి వేశాడు. * తెలుగు భాషలో విద్యాబోధన చేయడం ప్రారంభించిన పాఠశాల "ఆంధ్ర బాలికోన్నత పాఠశాల" (నారాయణగూడ, హైద్రాబాద్)
- తెలుగులో బోధన చేయటంతో ఉస్మానియా యూనివర్సిటీ దీని గుర్తింపును నిరాకరించింది.

**2) నిజాం హిందూ సంస్కృతి వ్యతిరేక చర్యలు:**

| జిల్లాలు | కొత్త పేరు |
|---|---|
| 1) ఎలుగండల | కరీంనగర్ |
| 2) పాలమూరు | మహబూబ్ నగర్ |
| 3) ఇందూరు | నిజామాబాద్ |
| 4) మెతుకు | మెదక్ లుగా మార్పులు |

పట్టణాల పేర్లలో కూడా మార్పు చేశాడు.

1) మానుకోట - మహబూబాబాద్

*2)* భువనగిరి - భంగర్

పై విధంగా జిల్లాల పేర్లను మార్చి వాటి స్థానంలో ముస్లిం పేర్లు పెట్టడం జరిగింది.

### 3) వడ్డీ వ్యాపారం :

- ఆ కాలంలో వడ్డీ వ్యాపారం "నాగువడ్డి" ప్రకారం జరిగేది.
- నాగువడ్డి అంటే తీసుకున్న అప్పు ఒక సంవత్సరంలో రెట్టింపు అవుతుంది. 2 సం.లలో 4 రెట్లుఅవుతుంది.

### 4) భూస్వామ్య వ్యవస్థ :

- సాలార్‌జంగ్ ప్రవేశ పెట్టిన జిల్లా బంది, సర్వే సెటిల్ మెంట్ విధానాల వల్ల దివానీ ప్రాంతంలోని భూములపై శిస్తు చెల్లించి దేశ్ ముట్టు పట్టాదారులయ్యారు.
- **ఉదా:** జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి - 1,50,000 ఎకరాలు
- కల్లూరు దేశ్ ముఖ్ - 1,00,000 ఎకరాలు
- విసునూరు దేశ్ ముఖ్ - 40,000 ఎకరాలు
- సూర్యాపేట దేశ్ ముఖ్ - 20,000 ఎకరాలు
- దీనితో తెలంగాణ ప్రాంతంలో భూస్వామ్య వ్యవస్థ వ్యవస్థీకృతమైంది.
- హైదరాబాద్ రాజ్య లెక్కల ప్రకారం 1901 నుండి 1941 సం|| ల మధ్య వ్యవసాయ కూలీల వృద్ధిరేటు: నల్గొండ జిల్లాలో - 473%, వరంగల్ జిల్లాలో - 234%, తెలంగాణ మొత్తంలో - 72%.
- వీరి కాలంలో కౌలు రూపంలో పంటలో 1/2 భాగం, 2/3 వంతు కూడా వసూలు చేసేవారు.
- అనేక రకాలుగా భూస్వాములు ప్రజలను దోచుకునేవారు.
- పై కారణాల వల్ల రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలుదారులు భూస్వాములకు వ్యతిరేకంగాతెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు.

### 5) వెట్టి చాకిరి :

- వెట్టి చేసేవారిలో దళితులు అధికంగా ఉండేవారు.
- మాలలు గ్రామసేవకులుగా (నీరటి,తలారి, మస్కూరు) గా పనిచేసేవారు.
- పటేల్ వ్యవస్థలో మాలలు వార్తలు మోయడానికి ఉపయోగపడేవారు.
- మాదిగలు దొరలకు తోలు పనిముట్లను సమకూర్చేవారు.
- పల్లకిలు, మేనాలు మోయడానికి బోయ, బెస్త కులస్థులు ఉండేవారు. "

- నిజాం ప్రభుత్వాధికారులు గ్రామాలను సందర్శించినపుడు చావడిని శుభ్రం చేయడానికి మరియు వారికి ఆహారాన్ని అందించడానికి మంగలి కులస్తులు ఉండేవారు.
- ఈ విధంగా నిజాం కాలంలో అనేక రకాలైన పెట్టి ఉండేది.
- సుద్దాల హనుమంతు పెట్టి విధానంపై " వెట్టి చాకిరి విధానమేమీ రైతన్న" అనే పాటను రాశాడు.

## 6) రైతులపై ప్రభుత్వ లెవీ :

- రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఆహార కొరతను నివారించేందుకు రైతులపై 1943లో నిజాం ప్రభుత్వం లెవి విధానంను ప్రవేశపెట్టింది.
- నిజాం ప్రభుత్వం 2 రకాల లెవీ పద్ధతులను అమలుపరిచింది.
- 1) **గల్లా లెవీ** :ఈ విధానంలో ప్రతి రైతు ఎకర పొలానికి 20 షేర్ల ధాన్యాన్ని పన్ను రూపంలో చెల్లించాలి.
- 2) **ఖుషిగల్లా** : ఈ విధానంలో రైతు తన ఇష్టం ప్రకారం ఎంత ధాన్యాన్నైనా చెల్లించవచ్చు.
- ఈ "లెవీ" పద్ధతిలో ప్రతి రైతు తాను పండించిన వరి ధాన్యంలో కొంత భాగాన్ని ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు ప్రభుత్వానికే అమ్మాలి.
- లెవీ విధానం ప్రకారం రైతులు వాణిజ్య పంటలు పండించరాదు.
- లెవీ విధానం ప్రకారం రైతులు ధాన్యంను నిలువ ఉంచుకోవడానికి వీలులేదు.
- ఈ లెవీ ధాన్యానికి వ్యతిరేకంగా జరిగిన నిరసన ఉద్యమాలు-అకునూరు, మాచిరెడ్డి పల్లి ఉద్యమాలు.

## 7)రాజకీయ పాఠశాలలు :

- కంకిపాడు (కృష్ణా జిల్లా)లో - రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, హనుమయ్యలకు ఎన్.జి.రంగా కమ్యూనిస్ట్ సిద్ధాంతాలపై శిక్షణ ఇచ్చాడు.
- జగిత్యాల (కరీంనగర్)పాఠశాల: అళ్వార్ స్వామి, దేవులపల్లి వెంకటేశ్వరరాలకు సుందరయ్య ,చంద్రా రాజేశ్వర్రావులు శిక్షణ ఇచ్చారు.
- పై కారణాల చేత రైతులు, హిందూ సంప్రదాయవాదులు, కార్మికులు, కూలీల వంటి అనేక వరాల ప్రజలు తెలంగాణ సాయుధ పోరాటంలో పాలు పంచుకోవడం జరిగింది.
- సాయుధ పోరాటంలో పాల్గొన్న వారిలో 90% నిరక్షరాస్యులు. వీరిలో అధికశాతం రైతులున్నారు, మరియు కొద్ది శాతంలో ఇతర వర్గాల వారు కూడా ఉన్నారు.
- 1940లో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి కమ్యూనిస్ట్ పార్టీని హైద్రాబాద్ లో స్థాపించారు.

## మొదటి దశ (1940-46) (కమ్యూనిస్టులు బలపడటం):

- 1941లో చిలుకూరు సభకు రావినారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.
- ఆంధ్ర కమ్యూనిస్ట్ నాయకుడైన చండ్రా రాజేశ్వరరావ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆంధ్ర మహాసభ పూర్తిగా కమ్యూనిస్ట్ చేతిలోకి వెళ్ళింది.
- ఈ సభ తర్వాత వరంగల్, నల్గొండ జిల్లాలలోని గ్రామాలలో శాఖలు ఏర్పడ్డాయి.
- ఈ శాఖలనే “సంఘాలు” అంటారు. ఈ సంఘాలు రైతులను చైతన్య వంతుల్ని చేసింది.
- కమ్యూనిస్ట్ సాంస్కృతిక సంస్థ “ప్రజా నాట్యమండలి” బుర్రకథల ద్వారా తమ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళడంతో వీరు బలపడ్డారు.
- సరిగ్గా ఇదే సమయంలో భారదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.
- నిజాం ప్రభుత్వం తన దృష్టిని హైద్రాబాద్ సంస్థానం ఒక స్వతంత్ర్య రాజ్యంగా స్థాపించడంపై పెట్టింది.
- సహజంగానే రాష్ట్రంలోని గ్రామాల్లో తలెత్తుతున్న తిరుగుబాట్ల గురించి పట్టించుకోలేదు.
- ఈ పరిస్థితులను చక్కగా ఉపయోగించుకోవడంతో కమ్యూనిస్టు తెలంగాణలో బలపడ్డారు.

## రెండవ దశ (1946-1947):



- ఈ దశలో జమీందార్లకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం ప్రారంభం అయ్యింది..
- మల్లెంపల్లి మత్తెదారు దగ్గర కొంత భూమిని కౌలుకు తీసుకుని చాకలి ఐలమ్మ సాగుచేసేది.
- విసునూర్ రాంచంద్రారెడ్డి గుండాలు పాలకుర్తి గ్రామానికి చెందిన ఐలమ్మ పంటను ఆక్రమించుకొనుటకు ప్రయత్నించారు.
- కడివెండి, దేవరకుప్పల గ్రామానికి చెందిన సంఘ సభ్యులు పాలకుర్తి చేరుకొని గుండాలను తరిమికొట్టారు
- ఈ తిరుగుబాటులో చాకలి ఐలమ్మకు సహకరించిన ఆంధ్రమహాసభ నాయకులు - ఆరుట్ల రామచంద్రారెడ్డి, భీంరెడ్డి నర్సింహారెడ్డి, చకిలం యాదగిరిరావు.
- ఈ సంఘటన తెలంగాణలో హింసాయుత తిరుగుబాట్లకు నాంది పలికింది.

- అటువంటి సమయంలో లెవీ ధాన్య వసూళ్ళకు వ్యతిరేకంగా అకునూరు, మాచిరెడ్డిపల్లి దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం సాగించిన ఉద్యమం మహాత్మగాంధి దృష్టిని సైతం ఆకర్షించాయి.

**ఆకునూరు సంఘటన:**

- పోలీసులు, అధికారులు కలిసి వచ్చి ఆకునూరు ప్రజల నుండి లెవిగల్లా పేరుతో బలవంతంగా ఉన్న కొంతధాన్యమును దోచుకోసాగారు.
- ఉన్న కొద్దిపాటి ధాన్యమును దోచుకునే సరికి ప్రజలు సహనం కోల్పోయి గిర్దావరను, ఎస్.ఐను పట్టుకొని మిగితా అధికారులను తరిమి కొట్టారు.
- ఎడ్లబండి ముందు ఎస్.ఐ ను, గిర్దావరను పరుగెత్తించి, బరువులను ఎత్తించి ప్రజల కష్టాలు వీరికి తెలియవచ్చేటట్లు చేశారు.
- గిర్దావరకు, ఎస్.ఐ కు ఈ శిక్షను విధించడంలో ముఖ్యపాత్ర పోషించిన వారు - సీతల్ సింగ్.
- ఇక్కడ నుండి గిర్దావర్, ఎస్.ఐ లను వదిలివేసిన తరువాత వారు పెద్దమొత్తంలో సాయుధ పోలీసు బలగాలతో వచ్చి ఆకునూరు ప్రజలపై అనేక ఆకృత్యాలకు పాల్పడ్డారు.
- గిర్దావర్, ఎస్.ఐ కు శిక్ష విధించినందుకు సీతల్ సింగ్ ను అరెస్టు చేసి 2 సం.లు జైలు శిక్ష విధించారు.

**మాచిరెడ్డిపల్లి సంఘటన:**

- ఈ గ్రామంలో లెవీ ధాన్యం వసూలు చేయడానికి వచ్చిన తహసీల్దార్ జా మొహినుద్దీన్ పై ప్రజలు తిరుగుబాటు చేశారు.
- దానితో తహసీల్దార్ పెద్ద మొత్తంలో పోలీసు బలగాలతో వచ్చి ప్రజలను హింసిస్తూ, స్త్రీలను మానభంగాలు చేస్తూ పైశాచిక ఆనందం పొందారు.
- నిజాం ప్రభుత్వం యొక్క ఈ దుర్మార్గాలను ప్రపంచాన్ని తెలియజేయాలని ముంబాయిలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి రావి నారాయణ రెడ్డి గారు ఈ దుర్మార్గాలను వెల్లడించారు.
- ఆకునూరు, మాచిరెడ్డిపల్లి దుర్మార్గాల గురించి ప్రచురించిన పత్రిక - **ఫ్రీ ప్రెస్ జర్నల్.**
- ఈ ఆకునూరు, మాచిరెడ్డిపల్లి దుర్మార్గాల గురించి గాంధీజికు నివేదిక అందించినది - పద్మజా నాయుడు
- ఈ సంఘటనలపై గాంధీజీ హైద్రాబాద్ ప్రధాని సర్ అక్బర్ హైదరీకి లేఖ రాయగా సర్ అక్బర్ హైదరీ ఈ ఘటనలపై విచారణ సంఘంను నియమించాడు.
- ఈ సంఘటనలపై "ఆకునూరు, మాచిరెడ్డిపల్లి దురంతాలు' అనే పుస్తకంను రచించినవారు దేవులపల్లి వెంకటేశ్వరరావు
- 1946 అక్టోబర్ లో నిజాం ప్రభుత్వం కమ్యూనిస్ట్ లపై ఆకస్మిక దాడులు చేసింది.

- ఈ దాడులలో వి. అళ్వార్ స్వామి అరెస్ట్ చేయబడ్డాడు.
- 1946 అక్టోబర్ లో కమ్యూనిస్ట్ దాడులను అరికట్టేందుకు నిజాం ప్రభుత్వం వరంగల్, నల్గొండలలో సైనిక శిబిరాలు ఏర్పాటు చేసింది.
- అప్పుడు కమ్యూనిస్టు తమ ప్రధాన కేంద్రాన్ని "విజయవాడ" స్టాలిన్ గ్రాడ్ కు తరలించారు.
- అప్పట్లో విజయవాడను "స్టాలిన్ గ్రాడ్" గా పిలిచేవారు.
- ఎందుకంటే విజయవాడ నుండి ఆయుధాల్ని, ఆయుధ సామాగ్రిని సేకరించేవారు. కావున "స్టాలిన్ ఆ గ్రాడ్" అన్నారు.
- 1946 నవంబర్ లో నిజాం ప్రభుత్వం కమ్యూనిస్ట్ పార్టీపై నిషేధం విధించింది.

## మూడవ దశ (1947-1948 సెప్టెంబర్ 7):

- 1947 జూన్ 12న నిజాం ఉస్మాన్ అలీఖాన్ తాను సర్వ స్వతంత్రుడని ప్రకటించుకున్నాడు.

### సాయుధ పోరాట ప్రకటన:

- సాయుధ పోరాటానికి అధికారికంగా పిలుపునిచ్చిన రోజు - సెప్టెంబర్ 11, 1947.
- సాయుధ పోరాట ప్రకటన చేసిన కమ్యూనిస్టు నాయకులు -
- 1. బద్దం ఎల్లారెడ్డి (తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి)
- 2. రావి నారాయణ రెడ్డి (ఆంధ్ర మహాసభ కార్యదర్శి)
- 3. ముఖ్దూం మొయినుద్దీన్ (కామ్రేడ్ అసోషియేషన్)
- దీని తర్వాత కమ్యూనిస్టు ఆంధ్రమహాసభను వదిలి పెట్టి కమ్యూనిస్ట్ పార్టీ పేరుతోనే తిరుగుబాటు ప్రారంభించారు.
- జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి నిరంకుశత్వం పై బండియాదగిరి “బండెనక బండి కట్టి” అనే పాటను రచించాడు.

## సాయుధ పోరాటం అణచివేత క్రమంలో జరిగిన హింసాత్మక సంఘటనలు

### బైరాన్‌పల్లి సంఘటన:

- పెద్దమొత్తంలో రజాకార్లు, సైనికులు బైరాన్‌పల్లిని చుట్టుముట్టారు.
- ద్రోహి అయిన స్థానిక భూస్వామి ఆ గ్రామ ప్రజలందరిని ఒక చోటకు చేర్చి రజాకార్లకు అప్పజెప్పాడు.
- దాంతో రజాకార్లు 88 మంది ఆ గ్రామ ప్రజలను నిలబెట్టి కాల్చి చంపారు.

- ఈ నరమేధంలో స్వయంగా నల్గొండ జిల్లా కలెక్టరు (మొహజం హుస్సేన్), డిప్యూటీ కలెక్టర్ (ఇక్బాల్హషిం) పాల్గొన్నారు.
- భైరాన్‌పల్లి స్థానిక దళ నాయకుడు - ఇమ్మడి రాజిరెడ్డి.
- ఈ భైరాన్‌పల్లి దురంతంపై కాళోజీ రాసిన గేయం - 'కాలంబు రాగానే కాటేసితీరాలె'.
- భైరాన్ పల్లిలో వీరమరణం పొందినవారి పేర్లను చెక్కిన స్థూపాన్ని 2003లో ఏర్పాటు చేశారు.

**గుండ్రాంపల్లి సంఘటన:**

- గుండ్రాంపల్లి ప్రాంత రజాకార్ నాయకుడు - 'సైదీ మెయిల్'.
- ఈయన నాయకత్వాన సాయుధులైన రజాకార్లు గుండ్రాంపల్లిపై దాడిచేసి ప్రజలను నీరు లేని బావిలో వేసి సామూహిక దహనం చేశారు.
- ఈ విషయాలు తెలిసిన సర్దార్ పటేల్ గారు హైద్రాబాద్ సంస్థానంలో అంత అరాచకం జరుగుతుంటే భారత ప్రభుత్వం సహించజాలదని పార్లమెంట్ లో ప్రకటించాడు.
- నిజాం ఒకవైపు దౌర్జన్యం సాగిస్తూ మరోవైపు తన ప్రధాని “చతారి నవాబు” ద్వారా ఇండియన్ యూనియన్‌తో సంధి రాయబారం సాగించాడు.
- “1947 నవంబర్ 29”న నిజాం ఉస్మాన్ అలీఖాన్ భారత ప్రభుత్వంతో యధాతథ ఒప్పందం (Stand still) కుదుర్చుకున్నాడు.
- 'ఆపరేషన్ పోలో" తర్వాత 1948 సెప్టెంబర్ 17న నిజాం సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయ్యింది.
- కమ్యూనిస్ట్ దాడుల వలన దాదాపు 4000 గ్రామాల్లో నిజాం ప్రభుత్వం నామరూపాల్లేకుండా పోయింది.

**సాయుధ పోరాటం-మహిళలు:**



- మల్లారెడ్డి గూడెంలో దళిత మహిళలైన గురువమ్మ, తొండమ్మ, నాగమ్మలు నిజాం సైన్యానికి ఎదురుతిరిగి తెలంగాణ సాయుధ పోరాటంలో మరణించిన తొలి దళిత మహిళలయ్యారు.

- ఆరుట్ల కమలాదేవి, మల్లుస్వరాజ్యం సాయుధ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించారు.
- విసునూర్ దేశ్ ముఖ్ కు వ్యతిరేకంగా మంగ్లి (ధర్మాపురానికి చెందిన) అనే లంబాడి మహిళ పోరాడి జైలుపాలయింది.

## నాలుగవ దశ (1948 సెప్టెంబర్ 17 నుండి 1951 అక్టోబర్ 21 వరకు) :

- "ఆపరేషన్ పోలో" అనంతరం సాయుధ పోరాటాన్ని భారత యూనియన్ కు వ్యతిరేకంగా కొనసాగించవలెనని కమ్యూనిస్ట్ పార్టీ కార్యదర్శి "రణదివే" ప్రకటన చేశాడు.
- వల్లభాయ్ పటేల్ హైద్రాబాద్ లో పర్యటించి తెలంగాణ గడ్డపై ఒక్క కమ్యూనిస్ట్ ని కూడా ఉండనివ్వనని పేర్కొన్నాడు.
- మిలట్రి ప్రభుత్వం ఈ కమ్యూనిస్టులను అణచడానికి బ్రిగ్స్ ప్రణాళికను అమలు చేసింది.

## బ్రిగ్స్ ప్రణాళిక:

- ఈ బ్రిగ్స్ ప్రణాళిక నంజప్ప అనే అధికారి ఆధ్వర్యంలో కొనసాగింది.
- సాయుధ పోరాటం కొనసాగించడమా, ఆపడమా అని మాస్కో వెళ్ళిన కమ్యూనిస్టు బృంద సభ్యులు :
- అజయ్ ఘోష్ , చండూరు రాజేశ్వరరావు ,డాంగే, మాకినేని బసవపున్నయ్య
- రష్యా ప్రతినిధి బృంద నాయకుడు స్టాలిన్ సలహాతో 1951 అక్టోబర్ 21న కమ్యూనిస్టు తమ సాయుధ పోరాటాన్ని విరమించాయి. దీంతో కమ్యూనిస్ట్ పార్టీపై నిషేధాన్ని ఎత్తివేశారు.
- 1952 సాధారణ ఎన్నికల్లో నల్గొండ జిల్లాలోని 14 నియోజక వర్గాల్లో కమ్యూనిస్ట్ గెలిచారు.

## తెలంగాణ విమోచనోద్యమ నేపథ్యంలో వెలువడిన గ్రంథాలు



1. వీర తెలంగాణ విప్లవ పోరాటం - చండ్ర పుల్లారెడ్డి
2. వీర తెలంగాణ విప్లవ పోరాటం - పుచ్చలపల్లి సుందరయ్య
3. వీర తెలంగాణ - నా అనుభవాలు, జ్ఞాపకాలు - రావి నారాయణ రెడ్డి
4. నా జీవన పథంలో - రావి నారాయణరెడ్డి
5. తెలంగాణ పోరాట స్మృతులు - ఆరుట్ల రామచంద్రారెడ్డి
6. తెలంగాణ పోరాటం - నా అనుభవాలు - నల్లా నర్సింలు

